# మంచు తెర!

## కిల్లాన మోహనబాబు




**"ఆఁ, ఏం జరిగిందో యిప్పుడు వివరంగా చెప్పండి" అన్నాడు పోలీసు సబ్ యిన్‌స్పెక్టర్.**
**చలపతి ముఖం ఆందోళనగా ఉంది.**

ఇతను పోలీసుస్టేషన్‌కి వచ్చి అరగంట పైనే అయినా "ఎస్సై"కి తీరిక లేకపోవడంతో అలా కుర్చీలోనే కూర్చోవలసివచ్చింది. ఎంత ప్రయత్నించినా చలపతి నోట్లోంచి ఒక్క మాట కూడా రావడంలేదు.

"మిమ్మల్నే .... అనవసరంగా 'వర్రీ' కావద్దు. ఏం జరిగిందో గుర్తు తెచ్చుకుని సాధ్యమయినంత ఎక్కువ 'ఇన్‌ఫర్మేషన్' ఇవ్వడానికి ప్రయత్నించండి. అప్పుడే మాకు 'ఇన్వెస్టిగేషన్' సులభం అవుతుంది — కమాన్ — హేవ్ దిస్ 'టీ' అండ్ స్పీక్!" అని ఫ్లాస్కులోని టీ రెండు కప్పుల్లో పోసి ఒకటి చలపతి ముందుంచాడు ఎస్సై.

'థాంక్స్' అంటూ టీ అందుకుని నెమ్మదిగా సిప్ చేయడం ప్రారంభించాడు చలపతి కాస్త మొహమాటపడుతూనే.

టీ చాలా బావుంది. కాని దాన్ని మెచ్చుకునే స్థితిలో లేడు తను. అయినా ఆ సమయంలో అది అతన్ని కొంత 'స్టిమ్యులేట్' చేసింది!

'ఎస్సై' చలపతి ముఖంలోకి చూస్తున్నాడు. అతని పదేళ్ళ సర్వీస్‌లో ఎంతో మందిని చూశాడు. కాని ఇప్పుడు ఎదురుగా కూర్చుని బెదురుచూపులు చూస్తున్న వ్యక్తి ముఖంలోకి చూస్తుంటే ఏదో చెప్పలేని జాలి. సానుభూతి- వీటికి మించిన ఆప్యాయత గుండెల్లోంచి పొంగుకున్నాయి. అందుకే మిగతావారిని పంపించేసి సావకాశంగా అతని కేసు విందామని అతన్ని ఆఖరివరకూ ఉంచాడు.

"సార్....నా పేరు చలపతి. ఇక్కడే ఇరిగేషన్ డిపార్ట్‌మెంటులో జూనియర్ ఇంజనీరుగా ఉన్నాను. నిన్న ఉదయం నా భార్యను ఒక వ్యక్తి ఎత్తుకుపోయాడు. గుర్తు తెలియని ఆ వ్యక్తి చాలా విచిత్రంగా నా కళ్ళుగప్పి మోసంచేసి ఆమెను తీసుకుపోయాడు...." అతి కష్టం మీద అన్నాడు చలపతి.

"వాట్! కిడ్నాప్! హౌ డిడిట్ హాపెండ్?" టేబిల్ మీద పేపర్, పెన్

**'84 రక్తాక్షి ఉగాది సస్పెన్స్ కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ**

## ఆనంద చంద్రిక

# తత్ తే యుద్ధ ముపస్థితమ్

విశ్లేషించుకుంటూ పోయేది శాస్త్రజ్ఞానం. విశ్లేషించినదాన్నంతనూ కడమెట్టు వరకూ సంశ్లేషించుకుంటూపోయేది తత్వజ్ఞానం. రెండింటిలోనూ సత్యాన్వేషణమే ఉన్నా మొదటిదాంట్లో ప్రయోజనాపేక్ష ఉండడంచేత అది స్వార్థానికీ, విద్రోహానికీ దారితీసే అవకాశం ఉంది. రెండవదాంట్లో కూడా ప్రయోజనాపేక్ష లేదనడానికి వీలులేదు. ఆభాస సుఖాన్ని సాధించి దుఃఖంలో కూరుకుపోవడంకంటే, ఆభాస దుఃఖాన్ని ఊత చేసుకుని సుఖంలోకి తేలిపోవాలనే ప్రయోజనాపేక్ష దాంట్లోనూ ఉంది. అందుచేతనే పడమటి నుంచి తూర్పుకు వచ్చే విజ్ఞానవేత్తను లోకం ఎంతగా ఆదరిస్తుందో, అంతగానూ తూర్పు నుంచి పడమటికి వెళ్ళే తత్వవేత్తను కూడా ఆదరిస్తుంది.

ఈమధ్య ఐక్యరాజ్య సమితిలో శ్రీ జిడ్డు కృష్ణమూర్తి ఉపన్యసించారట. శ్రీ కృష్ణమూర్తి తత్వవేత్తగా లోకప్రసిద్ధి చెందినవాడు. లోకం ఆలోచించే తీరు ఒకటి ఉంది. అందుకు భిన్నంగా తత్వవేత్తలు ఆలోచనను నడిపి అందరూ అలా ఆలోచించటానికి దారిచూపుతారు. అలాంటి ఆశయే ఐక్యరాజ్యసమితికి శ్రీ కృష్ణమూర్తి ఉపన్యాసంపట్ల ఉండి ఉంటుంది.

బయటి ప్రపంచంలో ఎన్ని విజయాలు సాధించినా అంతరంగంలో విజయాలు సాధించలేకపోతే లోకగతి చుక్కానిలేని పడవతీరు అవుతుంది ఆ మాటే ఆయన అన్నది. ఇది కొత్త మాటకాదు- చాలా పాత మాటే. అందుకే త్యాగరాజు "తెరతీయగ రాదా" అన్నాడు.

అరిషడ్వర్గం అన్నారు. అంతశ్శత్రువులన్నారు. కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యాలని పేరు పెట్టారు. ధర్మంతో అర్థకామాలు సాధించుకోమన్నారు. ఎంతో గీతామృతం ఆస్వాదింపచేశారు. అయినా తెలివిగల మానవకోటి మరిచిపోతూనే వున్నారు. దారి తప్పుతూనే వున్నారు ఉషారు పట్ల వుండే హుషారు మెలకువ పట్ల వుండడం అరుదు. అందుకే చిత్రగ్రీవుడి అనుచరులైన పావురాలు వలల్లో చిక్కుకుంటూనే వుంటాయి.

ధర్మరాజు ఆశపడ్డాడు. జూదమాడాడు. అనుభవించాడు. చివరికి చెయ్యవలసిన ప్రయత్నమంతా చేసి బైటి శత్రువులందర్నీ ఓడించాడు. చంపాడు. చంపగానే కథ మారింది. చంపగానే ఏడుస్తూ కూచున్నాడు. నెగ్గకపోతే ఒక ఏడుపు. నెగ్గింతరవాత మళ్ళీ ఏడుపే. అప్పుడు శ్రీ కృష్ణమూర్తి ముందుకొచ్చి ఈ మాటలు చెప్పాడు.

యచ్చతే ద్రోణభీష్మాభ్యాం యుద్ధమాసీ దరిందమ।
మనసైకేన యోద్ధవ్యం తత్తేయుద్ధ ముపస్థితమ్॥

యత్ర నైవ శరైఃకార్యం న భృత్యై ర్న చ బంధుభిః।
ఆత్మనైకేన యోద్ధవ్యం తత్తే యుద్ధ ముపస్థితమ్॥

తస్మిన్ననిర్జితే యుద్ధే కామవస్థాం గమిష్యసి।
ఏతత్ జ్ఞాత్వా తు కౌంతేయ కృతకృత్యో భవిష్యసి॥

ద్రోణ భీష్ములతో చేసే యుద్ధం అయిపోయింది. నీవు మనస్సు మీద యుద్ధం చెయ్యాలి. ఇప్పుడా యుద్ధం ఆసన్నమయింది.

ఆ యుద్ధంలో నీకు శరములతో పనిలేదు. బంటులతో పనిలేదు. బంధువులతో పని లేదు. నీవు ఒంటరిగా చెయ్యవలసిన యుద్ధం. ఆ యుద్ధం ఇప్పుడు నీకు ఆసన్నమయింది.

ఆ యుద్ధంలో జయం లేకపోతే నువ్వు ఏ అవస్థలో వుంటావు? అది తెలుసుకున్నప్పుడు నువ్వు కృతకృత్యుడవు కాగలవు.

మనుషులందరూ ఏదో ఒక రోజున ఈ యుద్ధంలో ఒంటరిగా పాల్గొనక తప్పదు. ఆ యుద్ధంలో మనస్సు (కోరికల పుట్ట) జయించినట్లయితే నట్టనడి సంద్రంలో చుక్కాని లేని నావలో కూర్చున్నట్టవుతుంది. దాన్ని అదుపులో పెడితే ఒడ్డు చేరడం ఎప్పుడూ సాధ్యమే!

—సౌభరి

తీస్తూ దాదాపు అరిచినంత పనిచేశాడు ఎస్సై.

"నిన్న ఉదయం నేనూ, నా భార్య విశాఖపట్నంనుంచి ట్రెయిన్‌లో ఇక్కడికి వస్తున్నాం. కొత్తవలస దగ్గరనుకుంటాను- ఓ పొట్టిగాటి వ్యక్తి మేం కూర్చున్న కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కాడు. మా పెట్టె చాలా రద్దీగా ఉంది. నేను నా భార్యను కాస్త కిటికీవైపు జరగమని చెప్పి అతనికి నా పక్కన చోటిచ్చాను. చూడటానికి అతడు చాలా మర్యాదస్తుడిలాగే కనిపించాడు. కొంతసేపు తరువాత నా గురించి అతను అడిగాడు. చెప్పాను. అతడో హోమియో డాక్టర్నని పరిచయం చేసుకున్నాడు. వెంటనే నేను నా భార్యకున్న 'గేస్ట్రిక్ ట్రబుల్' గురించి చెప్పాను. హోమియోలో దానికి సరైన మందు ఉందనీ, అలోపతీలో అది తగ్గదనీ చెప్పాడు. శ్రీకాకుళంలో ఉన్న తన డిస్పెన్సరీలో మమ్మల్ని కలవమని చెప్పాడు. అతని పేరు డాక్టరు రాజు అనీ శ్రీకాకుళంలో ఎవర్ని అడిగినా చెప్తారనీ, అతనికి డాక్టరుగా గొప్ప పేరు ప్రఖ్యాతులున్నాయనీ చెప్పాడు. ఇంతలో విజయనగరం స్టేషన్ వచ్చింది. కాస్త జనం తగ్గారు. అప్పుడే మా ఇద్దరికీ కాఫీ, టిఫిన్లు ఇప్పించాడు- మేం వద్దంటున్నా వినకుండా.

"ఆ తరువాత ఎన్నో విషయాలు మాట్లాడాడు. ఆపైన తన బ్యాగ్‌లోంచి మూడు అరటిపళ్ళు తీసి తనొకటి తిని, మా ఇద్దరికీ చెరొకటి ఇచ్చాడు.... అంతే! ఆ అరటిపండు తిన్నంత వరకే నాకు జ్ఞాపకం ఉంది....

"నాకు తెలివి వచ్చేసరికి నేను దిగవలసిన స్టేషన్ దాటిపోయింది. పక్కన నా భార్య లేదు! ఆ వ్యక్తి, అదే 'రాజు' కూడా లేడు! కంగారుగా పక్క ప్రయాణీకుల నడిగాను. వారికేమీ తెలియదన్నారు. నేను చాలా సేపటినుంచీ పడుకుని ఉన్నాననీ ఎంత లేపుతున్నా లేవలేదనీ చెప్పారు.

వెంటనే ఆ పక్క స్టేషన్‌లో దిగి బస్‌లో శ్రీకాకుళం వెళ్ళాను. అక్కడ రాజు అన్న వ్యక్తి లేడని తెలిసింది!

"నిరాశతో అక్కడ నుంచి ఇందాకే తిరిగి వచ్చాను. ఇది సార్ జరిగిన విషయం. ప్లీజ్ సేవ్ మీ సర్ ...ఇక్కడ మేం ఇద్దరమే ఉంటున్నాం సర్....మాకు పిల్లలు కూడా లేరు. ఐ కెనాట్ లివ్ విత్‌ౌట్ మై వైఫ్ సర్. ."అని ఇంకేదో అనబోయి కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరగడంతో ఆగిపోయాడు చలపతి!

"ప్లీజ్! డోంట్ గెట్ అప్‌సెట్! బీ కంపోజ్డ్! వుయ్ విల్ డూ అవర్ బెస్ట్!

డోంట్ వర్రీ" అని ధైర్యం చెప్పాడు ఎస్సై.

అయినా తలని టేబిల్ మీదుంచి నెమ్మదిగా ఏడుస్తున్నాడు చలపతి.

ఏం చెయ్యాలో అర్థం కాలేదు ఎస్సైకి.

"అన్నట్టు మీ ఇల్లెక్కడ?" అడిగాడు టాపిక్ మార్చాలని ప్రయత్నిస్తూ.

"న్యూ కాలనీలో" కర్చీఫ్‌తో ముఖం తుడుచుకుంటూ చెప్పాడు చలపతి.

"కమాన్! ఐ విల్ డ్రాప్‌యూ దేర్! నాకూ అటు వేపు పనుంది" అని బయటకు నడిచాడు ఎస్సై. అతన్ని అనుసరించాడు చలపతి. అక్కడ ఉన్న కానిస్టేబిల్‌ని పిలిచి తను ఓ గంటలో తిరిగి వస్తాననీ. ఎవరైనా వస్తే ఇక్కడే కూర్చోమని చెప్పమన్నాడు. బయటికెళ్ళి మోటార్ సైకిల్ స్టార్ట్ చేశాడు ఎస్సై. చలపతి మొహమాటంగా అతని వెనకాలే కూర్చున్నాడు.

"మీరు రేపు కంప్లయింట్ రాసి తీసుకు రండి. ఇప్పుడు అది కూడా రాసే స్థితిలో లేరు మీరు. ఈ రోజే చుట్టుపక్కల అన్ని పోలీసు స్టేషన్సుకి ఫోన్ చేస్తాను. అన్నట్టు వాడెలా వుంటాడో చెప్పగలరా?" డ్రైవ్ చేస్తూనే అడిగాడు ఎస్సై.

"పొడుగ్గా వుంటాడు. చామనఛాయ. కోల ముఖం. జుత్తు మొహం మీద పడుతూ ఉంటుంది. దళసరి అద్దాలున్న కళ్ళజోడు పెట్టుకున్నాడు. ఇంగ్లీష్ ధారాళంగా మాట్లాడగలడు" అన్నాడు చలపతి.

"గుడ్. ఈ వివరాలు కొంతవరకూ పనికొస్తాయి" హుషారుగా అన్నాడు ఎస్సై.

ఇంతలో న్యూ కాలనీ వచ్చింది. తనిల్లు రాగానే చూపించి ఆపమని చెప్పాడు చలపతి.


"రండి కాఫీ తాగి వెళ్దురుగాని" అన్నాడు చలపతి.

"నో. థాంక్స్ మరో సారి వస్తాను" అనేసి స్పీడ్‌గా వెళ్ళిపోయాడు ఎస్సై.

తాళం తీసి లోపలికెళ్ళాడు చలపతి. బాత్‌రూమ్‌కెళ్ళి మొహం కడుక్కుని డ్రాయర్లో ఉన్న 'మెక్‌డొవెల్ విస్కీ' బాటిల్ తీశాడు. మంచినీళ్ళు కలిపి నెమ్మదిగా తాగటం ప్రారంభించాడు. అతని మస్తిష్కం ఆలోచనలతో మండిపోతోంది. తనని మోసంచేసి తన పాత ప్రియుడితో లేచి పోయిన తన భార్య 'చంచల' తన కళ్ళ ముందు కదులుతున్నట్లయి .... అవి అగ్ని కణాల్లా మారాయి!

తనని వంచించి. అన్నీ తెంచుకుని రెండు రోజుల క్రితమే తనని వదిలిపోయిన ఆమె తనని ఓ వెధవని చేసింది.

ఈ రెండ్రోజులూ తను పడ్డ మనఃక్షోభ వర్ణనాతీతం! సమాజం తనని ఓ చేతకాని వెధవ కింద జమకట్టి అవహేళన చేస్తున్నట్టూ, అవమానం చేస్తున్నట్టూ అనిపించేది! అందుకే ఆ రెండింటినీ పాను భూతిగా, జాలిగా మార్చాలని తను చేసిన చిన్న ప్రయత్నమే ఈ పోలీసుస్టేషన్ ప్రహసనం అని ప్రపంచానికి తెలియ కూడదు! ప్రజల కళ్ళు కప్పడానికే ఈ అందమైన మంచు తెర! ఈ తెర చాటున తను ప్రస్తుతానికి దాక్కుంటే ప్రస్తుతానికి మామూలుగా మనగలగొచ్చు! కాని కొన్నాళ్ళ తరువాత ఆ నిప్పులాంటి నిజం బయటపడక మానదు! అప్పుడు ఆ వేడి తాకిడికి ఈ తెర కరగిపోక తప్పదు! కాని తను ఆ సమయానికి ట్రాన్స్‌ఫరై మరో ఊళ్ళో ఉంటాడు. బాటిల్ పూర్తయింది. చలపతి మత్తుగా మంచం మీదకి ఒరిగి పోయాడు!




శ్రీ మహాలక్ష్మి వారి వెరైటీ నవలలు
జూన్ 11 విడుదల

మేఘమాల
మల్లాది వెంకటకృష్ణమూర్తి - రూ.17/-
మేలుకొలుపు
చివుకుల పురుషోత్తం - రూ.25/-
మయూరి (డైరెక్ట్ నవల)
లల్లాదేవి ............... రూ.15/-
స్టెప్ ఫాదర్
మన్నెం శారద .......... రూ.12/-
ఖైదీ (అపరాధ పరిశోధన సీరియల్)
ఎ.వి. మోహనరావ్ ......... రూ.20/-
మిస్టర్ సంపత్ M.A
మాదిరెడ్డి సులోచన ....... రూ.20/-

అడ్వాన్సు పంపిన వారికి మాత్రమే
బుక్స్ V.P.P. లో పంపబడును.

1984 మార్చిలో విడుదలై
పాఠకుల ప్రశంసలందుకున్న నవలలు

చంటబ్బాయ్ (ద్వితీయ ముద్రణ)
మల్లాది వెంకటకృష్ణమూర్తి ....... రూ.20/-
సంఘర్షణ - "మీరా" లక్ష్మి .......... రూ.20/-
డాక్టర్ వనమాలి - "కళాప్రపూర్ణ" లత .... రూ.17/-
ట్రిక్-ట్రిక్-ట్రిక్ - వసుంధర ......... రూ.13/-
పిడుగు (ఫీచర్ కార్టూన్స్) - ఎ.వి.ఎమ్. .... రూ.12/-

శ్రీ మహాలక్ష్మి బుక్ ఎంటర్‌ప్రైజెస్
మ్యూజియం రోడ్, విజయవాడ-2 Ph.63322